## చదువుతోపాటు క్రమశిక్షణ అవసరం




విద్యార్థులతో విద్యాభారతి పాఠశాల కరస్పాండెంట్ శరత్‌కుమార్

తాండూర్, ఏప్రిల్ 22 : విద్యాభారతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన ఉన్నతమైన విద్య అందిస్తున్నటుల డైరెక్టర్ సురభి శరత్‌కుమార్ పేర్కొన్నారు. స్కూల్‌లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు చిన్నప్పటినుండే క్రమశిక్షణను అలవర్చుకొని శ్రద్ధగా చదివితే బంగారు భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాల వ్యవస్థాపకుడు సురభి ఆగమరావు నేతృత్వంలో ఇటీవల పెద్ద ఎత్తున సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకున్నట్లు తెలిపారు. పిల్లల సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## లచ్చన్న లొంగిపో..

కోటపల్లి, ఏప్రిల్ 22 : మావోయిస్ట్ సెంట్రల్ జోన్ డివిజనల్ కమిటీ సెక్రటరీ ఆత్రం లచ్చన్న లొంగిపోవాలని కుటుంబ సభ్యులు, పోలీస్‌లు కోరారు. కోటపల్లి మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన ఆత్రం లచ్చన్న చిన్నతనంలో అడవిబాట పట్టిన లచ్చన్న కుటుంబానికి చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లచ్చన్న వదిన లచ్చక్క మాట్లాడుతూ.. అజ్ఞాతంలో ఉండి సాధించేది లేదని, ఎన్ కౌంటర్ అయినప్పుడల్లా ఏమైందో అని బాధ పడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల బాగోగులు చూడటానికైనా పోలీసులకు లొంగి పోవాలని లచ్చక్క కోరింది. అనంతరం సీఐ, ఎస్ఐ మాట్లాడుతూ లచ్చన్న కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. లొంగిపోతే పునరావాసం కూడా కల్పిస్తామని పేర్కొన్నారు.

## ఎండ నుంచి జాగ్రత్తగా ఉండాలి

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 22 : వాతావరణ శాఖ హెచ్చరికలతో మంచిర్యాల జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున ప్రజలు జాగ్రత్తపడాలని డీఎంహెచ్‌వో హరీశ్ రాజ్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండదెబ్బ తగిలే అవకాశాలున్నాయని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఉప కేంద్రాల్లో సిబ్బంది, వైద్యులను అలర్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ డిపో, వడదెబ్బ వాటి వివరరాలు తెలుసుకునేందుకు త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిడిమాలజిస్ట్ సుమన్, డెమో బుక్ వెంకటేశ్వర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్‌తో అద్భుతాల సాధించవచ్చు

ఆసిఫాబాద్ టౌన్ , ఏప్రిల్ 22 : సైన్స్‌తో అద్భుతాలు సాధించవచ్చని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో మంగళవారం అటల్ టింకరింగ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. పిల్లలు నేర్చుకున్న అంశాలను నిత్యజీవితంలో ఉపయోగించుకొని కొత్త ఆవిష్కరణలు చేయాలని సూచించారు. ప్రధానాచార్యులు కోటేశ్వరరావు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దేవభూషణం, కార్యనిర్వాహక కార్యదర్శి రాధాకృష్ణ చారి, పాఠశాల కార్యదర్శి వేణుగోపాల్, సహ కార్యదర్శి భోగ మధుకర్, శిక్షకులు సాయికృష్ణ, ల్యాబ్ ఇన్‌చార్జి శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితో ప్రయోజనం

కోటపల్లి, ఏప్రిల్ 22 : భూ భారతితో రైతులకు ప్రయోజనమని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కోటపల్లి రైతువేదికలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతీలాల్‌తో కలసి పాల్గొని ప్రసంగించారు. రైతులు కలెక్టర్ దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. మాజీ ఎమ్మెల్సీ సతీశ్ కుమార్, తహసీల్దార్ రాఘవేంద్రరావ్, ఎంపీడీవో లక్ష్మయ్య, ఏవో సాయికృష్ణారెడ్డి, డీటీ నవీన్, అధికారులు పాల్గొన్నారు.

భీమారం, ఏప్రిల్ 22 : భీమారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. అవగామన కల్పించారు. అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, తహశీల్దార్ సదానందం, ఎంపీడీవో మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, ఏప్రిల్ 22 : కాసిపేట మండలంలో బుధవారం మంచిరాయల కలెక్టర్ కుమార్ దీపక్ పర్యటించనున్నట్లు తహసీల్దార్ భోజన్న తెలిపారు. ముత్యంపల్లి రైతువేదికలో నిర్వహించే అవగాహన సదస్సులో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

జైనూర్, ఏప్రిల్ 22 : జైనూర్ మండలం గౌరీ కొలంగూడలోని రైతు వేదికలో మండల రైతులకు భూ భారతిపై అవగాహన కల్పించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ పాల్గొని, మాట్లాడారు. ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్, ఇన్‌చార్జి తహసీల్దార్ అడా బిర్షావ్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి,, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(యూ), ఏప్రిల్ 22 : సిర్పూర్(యూ) మండలం మహగాం రైతు వేదికలో భూ భారతిపై అవగాహన కల్పించారు. కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే హాజరయారు. అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, తహసీల్దార్ ఉదయబాబు, ఎంపీడీవో కృష్ణారావు, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్‌రావు, మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు ఉన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

తాండూర్, ఏప్రిల్ 22 : తాండూర్ మండలం మాదారం టౌన్‌షిప్‌లో నీటి సమస్య పరిష్కారానికి సింగరేణి, ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులు శాశ్వత చర్యలు తీసుకున్నారు. రెండు నెలలుగా గ్రామంలో తీవ్ర నీటి సమస్య నెలకొన్న నేపథ్యంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గోలేటి ఆర్చి వద్ద స్థానికులు రాస్తారోకో చేపట్టారు. బెల్లంపల్లి ఏరియా జీఎం విజయ భాస్కర్ రెడ్డి సమస్య తీవ్రతను తెలుసుకొని సింగరేణి అధికారులతో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. మూతపడిన ఎంవీకే-2 ఇంక్లైన్ గని సమీపంలో మంగళవారం నూతన బోరుకు భూమి పూజ చేశారు. రెండు రోజుల క్రితం మిషన్ భగీరథ పైప్ లైన్‌కు సింగరేణి పైప్‌లైన్ అనుసంధానించారు. మరో మూడు బోర్లు వేసేందుకు యాజమాన్యం ఏర్పాట్లు చేస్తున్నది. మాజీ ఎంపీటీసీ సూరం రవీందర్ రెడ్డి, తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, బీపీఏ ఓసీపీ-2 మేనేజర్ మహేశ్‌కుమార్, ఎస్టేట్స్ అధికారి సాగర్, సివిల్ డీజీఎం మదీనాభాష, సివిల్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి తిరుపతి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కోమటిచేనులో కార్డెన్ సెర్చ్

కాసిపేట, ఏప్రిల్ 22 : కాసిపేట మండలం కోమటిచేను గ్రామంలో మంగళవారం మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కాసిపేట, మందమర్రి, రామకృష్ణాపూర్, దేవాపూర్ ఎస్ఐలు, సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్ లేని 26 బైక్‌లు, 4 ఆటోలను గుర్తించి, అక్కడికక్కడే ఫైన్ వేశారు. నంబర్ ప్లేట్ లేని 2 బైక్‌లను సీజ్ చేశారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న సూర్య ప్రకాశ్, అర్జున్‌పై ఎక్సైజ్ కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కాసిపేట, దేవాపూర్ ఎస్ఐలు ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

కెరమెరి, ఏప్రిల్ 22 : కెరమెరి మండలం పార్డ గ్రామంలో మడావి శ్యాంరావ్ ఇంట్లో 750 గ్రాముల గంజాయి పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు శ్యాంరావ్ ఇంట్లో తనిఖీ చేయగా, గంజాయి దొరికింది. మహారాష్ట్ర నుంచి గంజాయి తెచ్చి, కెరమెరి, ఆసిఫాబాద్‌లోని పరిసర గ్రామాల ప్రజలకు విక్రయిస్తున్నట్లు తెలిసిందని సీఐ తెలిపారు. దాని విలువ సుమారు రూ.25 వేలు ఉంటుందని పేర్కొన్నారు. శ్యాంరావ్, గంజాయిని కెరమెరి పోలీసుస్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ విక్రమ్, పీసీలు సంజీవ్, దేవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# గనుల వేలం విరమించుకోవాలి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 22 : సింగరేణి గనుల వేలాన్ని విరమించుకోవాలని, కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని టీబీజీకేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పలు డిమాండ్లపై మంగళవారం సింగరేణి వ్యాప్తంగా గనులు, ఓసీపీల మేనేజర్లకు నాయకులు వినతి పత్రాలు అందించారు. శ్రీరాంపూర్ ఎస్సార్పీ 3 గనిపై టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, చీఫ్ అడ్వైజర్ సాదుల భాస్కర్, పిట్ కార్యదర్శి తీగల వెంకట్‌రెడ్డి, సహాయ కార్యదర్శి నరేశ్ ఉత్తేజ్‌రెడ్డి ఆధ్వర్యంలో మేనేజర్ వెంకట్‌రావుకు వినతి పత్రం అందించారు. ఎస్సార్పీ 1 గనిపై ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, నాయకులు వికాస్, శ్రీనివాస్, రాజేశం, తిరుపతి.., ఆర్కే 5 పై కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పొగాకు రమేశ్, పిట్ కార్యదర్శి దుర్గం రవికుమార్, సహాయ కార్యదర్శి పాపిరెడ్డి, జాడి శ్రీనివాస్, మల్లయ్య, వెంకటేశ్.., ఆర్కే 6 గనిపై డివిజన్ నాయకుడు గొర్ల సంతోష్.., ఆర్కే న్యూటెక్ గనిపై పిట్ కార్యదర్శి ఉప్పాల సంపత్, బుద్ధి ప్రసాద్, పెద్దపల్లి కోటిలింగం మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. ఆర్కే 7పై మేనేజర్ తిరుపతికి పిట్ కార్యదర్శి బానోత్ రాజు, కేంద్ర నాయకులు తొంగల రమేశ్, సహాయ కార్యదర్శి పాదం శ్రీనివాస్, ప్రతాప్, బిరుదు శ్రీనివాస్, వినోద్, ధనుష్.., శ్రీరాంపూర్ ఓసీపీపై పీవో శ్రీనివాస్‌కు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బండి రమేశ్, పిట్ కార్యదర్శి గడ్డం సుధాకర్, బ్రాంచ్ మాజీ కార్యదర్శి గడ్డం మహిపాల్‌రెడ్డి, నాయకులు సారయ్య, జంగ రమేశ్, బుర్ర శ్రీనివాస్ వినతి పత్రాలు అందించారు. కేంద్ర ప్రభుత్వం గనుల వేలాన్ని విరమించుకొని సింగరేణికి గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఓసీపీల్లో ఉత్పత్తి పనులు ప్రైవేటీకరించడాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలన్నారు. 25న జీఎం కార్యాలయాల ఎదుట ధర్నాలు చేస్తామని స్పష్టం చేశారు. నాయకులు పవన్‌కళ్యాణ్, సిరాజ రవి, రాజేశ్, శ్రీనివాస్, అనిరుద్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

రెబ్బెన, ఏప్రిల్ 22 : బెల్లంపల్లి ఏరియా గోలేటి సీహెచ్‌పీ, ఖైర్‌గూడ ఓసీపీ, ఏరియా స్టోర్స్, ఆసుపత్రి, డిపార్టుమెంట్లలో సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు ధారవత్ మంగిలాల్, ఏరియా కార్యదర్శులు మారిన వెంకటేశ్వర్లు, అలవేణి సంపత్, సెంట్రల్ కమిటీ సభ్యుడు మాంతు సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి గజ్జెల్లి చంద్రశేఖర్ వినతిపత్రాలు అందించారు. పిట్ కార్యదర్శులు బొంగు వెంకటేశ్, మెరుగు రమేశ్, గణపతి, శ్రీనివాస్, నాయకులు విద్యాసాగర్, మురళీ, మహేందర్‌రెడ్డి, వరలక్ష్మి, అనురాధ, పసుల శ్రీనివాస్, సుగ్రీవులు, ఆకుల శ్రీనివాస్, తిరుపతి, స్వామి, మొగిలయ్య, రెడ్డి సంజీవ్, రాజమౌళి, సుధాకర్, శ్రీనివాస్, దుంపల బాపు పాల్గొన్నారు.

జైపూర్, ఏప్రిల్ 22 : ఇందారంఖని1ఏ గని మేనేజర్‌కు టీబీజీకేఎస్ జాయింట్ సెక్రటరీ పానుగంటి సత్తయ్య, నాయకులతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీటీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్‌రెడ్డి, నాయకులు దేవేందర్ రెడ్డి, రమణ, తిరుపతి, ఆకుల సతీశ్, నరేశ్, దినేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, ఏప్రిల్ 22 : టీబీజీకేఎస్ మందమర్రి ఏరియా కార్యదర్శి ఆవుల రవికిరణ్, కేంద్ర కమిటీ సభ్యుడు రాజనాల రమేశ్ ఆధ్వర్యంలో నాయకులు శాంతిఖని గని ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం గని మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హాకు వినతిపత్రం సమర్పించారు.

తాండూర్, ఏప్రిల్ 22 : బెల్లంపల్లి ఏరియా తాండూర్ మండలంలోని స్టోర్స్‌లో డీజీఎంకు టీబీజీకేఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. మాదారం, గోలేటి టౌన్‌షిప్‌లలోని కార్మిక కుటుంబాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేయాలని, గోలేటి ఓపెన్‌కాస్ట్‌ను త్వరగా ప్రారంభించాలని, ఉద్యోగులతోనే బొగ్గుతీయించాలని డిమాండ్ చేశారు.

మందమర్రి, ఏప్రిల్ 22 : మందమర్రి ఏరియాలోని గనులు, ఓసీలు, విభాగాల అధికారులకు టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్య క్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఓ రాజశేఖర్, నాయకులు వీరారెడ్డి, ఈశ్వర్, భిల్లా మాధవరెడ్డి, మధుసూధన్ రెడ్డి, రవి, బొడ్డు మల్లేశ్, కొప్పుశెట్టి శ్రీనివాస్, రాజేశ్ నాయక్, శివ నాయక్, వేణు, సీతారాం నాయక్, సాయి, పోలు సంపత్ వినతి పత్రాలు అందజేశారు.

కాసిపేట, ఏప్రిల్ 22 : మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లైన్ గనిపై మేనేజర్ లక్ష్మీ నారాయణకు టీబీజీకేఎస్ నాయకులు కారుకూరి తిరుపతి, ప్రతాప్ సారంగపాణి, వెంకటేశ్, రాజయ్య, రాజ్‌కుమార్, తిరుపతి, యాదగిరి, మహనమ, శ్రావణ్, సత్యప్రసాద్, కుమార్, ప్రభాకర్, అర్జున్, మురళీ, మసూద్ తదితరులు వినతి పత్రం సమర్పించారు.



శ్రీరాంపూర్ : ఎస్సార్పీ 3పై మేనేజర్‌కు వినతి పత్రం ఇస్తున్న టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, నాయకులు



రెబ్బెన : గోలేటి సీహెచ్‌పీలో ఎస్ఈ కోటయ్యకు వినతిపత్రం అందిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు



మందమర్రి : కేకే5 గని మేనేజర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

## ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

నస్పూర్, ఏప్రిల్ 22 : ఇంటర్ ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. నస్పూర్ కేజీబీవీ ఫస్టియర్‌లో 78.43.., సెకండియర్‌లో 86.85 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎస్‌వో తెలిపారు. ఎంపీసీలో మల్లేశ్వరికి 983, బైపీసీలో మానస 988 మార్కులు వచ్చినట్లు పేర్కొన్నారు.

కాసిపేట, ఏప్రిల్ 22 : కాసిపేట మోడల్ స్కూల్ ఎంపీసీ ఫస్టియర్‌లో కొమ్మల స్వతంత్ర్య 467 మార్కులతో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంక్, బైపీసీ సెకండియర్‌లో గాజుల వనిత 978 మార్కులు కళాశాల టాపర్‌గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. సెకండీయర్‌లో 93.7.., ఫస్టియర్‌లో 73.73 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు పేర్కొన్నారు.

రెబ్బెన, ఏప్రిల్ 22 : రెబ్బెన మండలంలోని గంగాపూర్ కేజీబీవీ, గురుకుల కళాశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఆత్రం చైతన్య తెలిపారు. కేజీబీవీలో టీ అనూష 951 (ఎంపీసీ), గురుకుల కళాశాలలో 987 (ఎంపీసీ), జయరాణి 981 (బైపిసీ) మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫస్టియర్ జనరల్‌లో 109 మందికి 95 మంది.., వొకేషనల్‌లో 175 మందికి 145 ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ అతీయాఖానం తెలిపారు. స్రవంతి 431 (ఎంపీసీ), వొకేషనల్‌లో సాయిప్రియ 489 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. సెకండియర్ జనరల్ విభాగంలో 184 మందికి 168.., వొకేషనల్‌లో 180 మందికి 166 మంది ఉత్తీర్ణత సాధించగా, ఎంపీసీలో మోహన్ 908, వొకేషనల్‌లో ప్రవీణ్ 951 సాధించినట్లు వివరించారు.

కోటపల్లి, ఏప్రిల్ 22 : కోటపల్లి ఆదర్శ కళాశాలలో ఫస్టియర్‌లో ఎండీ షిజా 385(ఎంపీసీ), నందిని 330(బైపీసీ), విష్ణు 464(సీఈసీ).., సెకండియర్‌లో పాలిక సౌమ్యశ్రీ 984(బైపీసీ), హర్షిత 928 (బైపీసీ), పడాల పూజిత 943 (ఎంపీసీ), ఆశిష్ 928 (ఎంపీసీ), రజిత 853 (సీఈసీ), సౌమ్య 712 (సీఈసీ) సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు.

దండేపల్లి, ఏప్రిల్ 22 : లింగాపూర్ ఆదర్శ కళాశాల ఫస్టియర్‌లో 73 మందికి 61.., సెకండియర్‌లో 103 మందికి 82 మంది ఉత్తీర్ణులయ్యారు. దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫస్టియర్‌లో 61 మందికి 33.., సెకండియర్‌లో 115 మందికి 80 మంది ఉత్తీర్ణులయ్యారు. చెన్నవేణి సధికుమార్ 936(ఎంపీసీ), మోడల్ కళాశాల విద్యార్థిని శరణ్య(బైపీసీ) 943 ప్రతిభ చూపారు.

దహెగాం, ఏప్రిల్ 22 : దహెగాం కేజీబీవీ విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో ఈ ఐశ్వర్య 947 మార్కులతో మండల టాపర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని పాలె సంజలి 877 మార్కులతో రెండో స్థానం, భీమన్‌కార్ రాణీ (సీఈసీ) 827 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. కేజీబీవీ సెకండీయర్‌లో బీపీసీలో 35 మందికి 34 మంది.., ఎంపీసీలో 12 మందికి 12 మంది ఉత్తీర్ణత సాదించారు. ఫస్టీయర్‌లో బైపీసీలో 40 మందికి 40.., ఎంపీసీలో ఇద్దరికి ఇద్దరు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కలాశాలలో సెకండియర్‌లో 75 మందికి 72 మంది.., ఫస్టియర్‌లో 74 మందికి 54 మంది ఉత్తీర్ణత సాధించారు.

కౌటాల, ఏప్రిల్ 22 : కౌటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండియర్‌లో 92 శాతం, ఫస్టియర్‌లో 80 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రిన్సిపాల్ బాల కిషన్ రావు తెలిపారు. ఫస్టియర్‌లో సవిత 492 (ఎంఎల్‌టీ), సెకండియర్‌లో రాజేంద్ర ప్రసాద్ 965 (ఎంఎల్‌టీ), జనరల్ ఫస్టియర్‌లో గణేశ్ 480, సెకండియర్‌లో అజయ్‌కుమార్ 930 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

సిర్పూర్(యూ), ఏప్రిల్ 22 : సిర్పూర్(యూ) మండలంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో కుడ్మెత సుధాకర్ తెలిపారు. మొత్తంగా 317 మందికి 306 మంది ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు.

కెరమెరి, ఏప్రిల్ 22 : కెరమెరి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి జే పవన్ 923 (ఎంపీసీ), ఎం కరణ్ 912 (ఎంపీసీ) మార్కులు సాధించారు.

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 22 : ఇంటర్మీడియట్ ఫలితాల్లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రాష్ట్ర స్థాయిలో నాల్గో స్థానంలో ఫస్ట్ ఇయర్, రెండో స్థానంలో సెకండియర్ విద్యార్థులు నిలిచారు. ఫస్టియర్‌లో 3,995 మందికి 2,816 మందితో 70.49 శాతం.., సెకండియర్‌లో 4,199 మందికి 3,339 మందితో 79.02 శాతం ఉత్తీర్ణ సాధించింది. ప్రభుత్వ, ఆదర్శ, గురుకులాల విద్యార్థులు ప్రతిభ చాటారు. జిల్లా కేంద్రంలోని ఆదర్శ కళాశాల విద్యార్థిని తహీరీం 971, పీవీటీజీ గిరిజన గురుకుల విద్యార్థి డీ కార్తీక్ 954 మార్కులు సాధించారు. పీవీటీజీ ఫస్టియర్‌లో 78 శాతం.., సెకండియర్‌లో 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ భద్రయ్య తెలిపారు.

## న్యాయం జరిగేదాకా ఉద్యమిస్తాం

వేమనపల్లి, ఏప్రిల్ 22 : ఇటీవల ఆత్మహత్య చేసుకున్న కన్నయ్య కుటుంబానికి న్యాయం జరిగేదాకా ఉద్యమిస్తామని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు భాగాల రాజన్న స్పష్టం చేశారు. వేమనపల్లి మండల కేంద్రంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. కన్నయ్య మృతికి కారణమైన వారిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు వెంకటి, శ్రీనివాస్, రవి, బాపు తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి, ఏప్రిల్ 22 : కన్నయ్య కుటుంబానికి న్యాయం చేయాలని సర్వాయిపేటలో సీపీఎం నాయకులతో కలిసి జిల్లా కార్యదర్శి బొడెంకి చందు నిరసన వ్యక్తం చేశారు. నాయకులు రాతిపల్లి నగేశ్, కామెర సునీత, తాండ్ర అనిల్, మడె లక్ష్మి, కుమ్మరి ఎల్లక్క, జహీర్ పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 22 : సీసీసీ కార్నర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సీపీఎం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కన్నయ్య కుటుంబానికి న్యాయం చేయకపోతే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. నాయకులు ఈదునూరి అభినవ్, ప్రేంకుమార్, మోహన్, రాములు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి హామీ

శ్రీరాంపూర్, ఏప్రిల్ 22 : శ్రీరాంపూర్ ఏరియాస్థాయి స్ట్రక్చర్ సమావేశం జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం ఏఐటీయూసీ ప్రతినిధులతో జరిగింది. ముందుగా ఏజీఎం చిరంజీవులు మృతికి 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, సహాయ కార్యదర్శి కొముయ్య, ప్రసాద్‌రెడ్డి, చంద్రమోహన్, బాలకృష్ణ, బద్రి బుచ్చయ్య కార్మికుల సమస్యలను సమావేశంలో వివరించారు. చర్చించిన అనంతరం జీఎం శ్రీనివాస్ హామీ ఇచ్చారని బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా తెలిపారు. ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, పీవోలు టీ శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, డీవైజీఎం అరవిందరావు, మల్లయ్య, రవీందర్, ఏజెంట్లు వెంకటేశ్వర్లు, శ్రీధర్, డీవైపీఎంవో రమేశ్‌బాబు, ఎస్ఈ కిరణ్‌కుమార్, ఈఈ సత్యనారాయణ, డీవైపీఎం దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

వాంకిడి, ఏప్రిల్ 22 : పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వాంకిడి ఇన్‌చార్జి సీడీపీవో రెబ్కా అన్నారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా మంగళవారం బంబారలో నిర్వహించిన ఏడో విడుత ముగింపు అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు సీడీపీవో ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. సూపర్‌వైజర్లు కుమారి, భారతి, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ తౌఫిక్, బాలల సంరక్షణ జిల్లా విభాగం సోషల్ వర్కర్ డొంగ్రి ప్రవీణ్ కుమార్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్త, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల తొలగింపునకు మున్సిపల్ సిబ్బంది యత్నం

- వారం గడువు కోరిన వ్యాపారులు

మందమర్రి, ఏప్రిల్ 22 : పట్టణంలోని మార్కెట్‌లో గల వ్యాపార సముదాయల ఎదుట మున్సిపల్ నిధులతో నిర్మించిన కాలువలపై వ్యాపారులు చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టారు. జేసీబీ సాయంతో మంగళవారం తొలగింపు చేపట్టగా, వ్యాపారులు అడ్డుకున్నారు. తాము స్వచ్ఛందంగా నిర్మాణాలను తొలగిస్తామని, అందుకు వారం గడువు కావాలని కోరారు. అందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ.. వారంలోగా మున్సిపల్ కాలువపై నిర్మాణాలను తొలగించాలని సూచించారు. లేకపోతే తామే తొలగిస్తామని హెచ్చరించారు.

## కార్మికుడి కుటుంబానికి చేయూత

మందమర్రి, ఏప్రిల్ 22 : మందమర్రి ఏరియా కేకే ఓసీలో మట్టి తొలగింపు కాంట్రాక్ట్ ఆర్‌వీఆర్ సంస్థ ఇన్‌చార్జీలు, డ్రైవర్లు తమ ఉదారత చాటుకున్నారు. తమతో పని చేసి అకాల మరణం చెందిన తోటి కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయంతో చేయూతనందించారు. మందమర్రి పట్టణానికి చెందిన కార్మికుడు వినయ్ గత ఫిబ్రవరి 28న ఆకస్మికంగా మృతిచెందాడు. బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించిన ఇన్‌చార్జీలు, కార్మికులు తమ ఒక్కరోజు వేతనాన్ని కేటాయించి సేకరించిన రూ.2,05,700ను మంగళవారం అందజేశారు. వీరిని పలువురు అభినందించారు.

## వడదెబ్బపై అవగాహన

హాజీపూర్, ఏప్రిల్ 22 : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుడిపేట శివారులో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల నిర్మాణ కూలీలకు వడదెబ్బ నివారణా చర్యలపై హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్ అవగాహన కల్పించారు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య పరిరక్షకురాలు పద్మ, హెల్త్ అసిస్టెంట్ శరత్ ఉన్నారు.

## మందమర్రిలో యోగాపై..

మందమర్రి, ఏప్రిల్ 22 : మందమర్రి పట్టణంలోని దీపక్‌నగర్ కాలనీలో గల మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులకు యోగా గురువు ముల్కల శంకర్, రాష్ట్ర యోగా చాంపియన్, ఎమ్మెస్సీ యోగా పట్టభద్రుడు కొంపెల్లి రమేశ్ మంగళవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలు శ్రీనివాస్, యోగా సాధకుడు మద్ది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నీటికుంట పనుల పరిశీలన

వేమనపల్లి, ఏప్రిల్ 22 : మండలంలోని దస్నాపూర్ , నీల్వాయి గ్రామాల్లో జరుగుతున్న నీటి కుంట నిర్మాణ పనులను మంగళవారం ఎంపీడీవో కుమారస్వామి సందర్శించారు. కూలీల హాజరును పరిశీలించారు. సాంకేతిక సహాయకులు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

## మెరుగైన ఫలితాలు

నస్పూర్, ఏప్రిల్ 22 : ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచిర్యాల జిల్లా మెరుగైన ఫలితాలు సాధించిందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరంలో జనరల్ 54.48 శాతంతో 26వ ర్యాంక్, వొకేషనల్ 61.68 శాతంతో 14వ ర్యాంక్, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 67.85 శాతంతో 21వ ర్యాంక్, వొకేషనల్ 77.13 శాతంతో 9వ ర్యాంక్ సాధించినటుల వివరించారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

చింతలమానేపల్లి, ఏప్రిల్ 22 : చింతలమానేపల్లి మండలం బాలాజీ అనుకోడ రైతు వేదికలో చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలాలకు చెందిన 189 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అందజేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గతేడాది సాగు చేసుకున్న పోడు భూములను ఈ ఏడాది కూడా సాగుచేసుకోవచ్చని తెలిపారు. అనంతరం రవీంద్రనగర్-1లో రూ. 35లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు మనావర్ షరీఫ్, భూమేశ్వర్, ఎస్ఐ ఇస్లావత్ నరేశ్, డిప్యూటీ తహసీల్దార్ భీమ్లా నాయక్, ఆర్ఐ విజయ్, జాఫర్, నాయకులు ధోని శ్రీశైలం, డోకె రామన్న, కుంచాల విజయ్, ఎల్ములే మల్లయ్య, తుకారాం, మురళీ, నవీన్, సాయి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్‌షిప్ పెంపు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 22 : ఎంసెట్, నీట్, జేఈఈ మెయిన్స్, ఎయిమ్స్ తదితర కోర్సుల ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సింగరేణి కార్మికులు, అధికారుల పిల్లలకు ఇప్పటివరకు ఇస్తున్న వార్షిక స్కాలర్‌షిప్ మొత్తాన్ని రూ.10 వేల నుంచి రూ.16 వేలకు పెంచుతూ యాజమాన్యం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే కనీస ర్యాంక్ 2 వేల నుంచి 8 వేల లోపు వరకు పెంచినట్లు పేర్కొన్నది. ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

## గుడ్లబోరిలో పశువైద్య శిబిరం

కౌటాల, ఏప్రిల్ 22 : కౌటాల మండలం గుడ్లబోరిలో పశువైద్యాధికారి అంజలి ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. 4 నెలల వయస్సు పైబడిన పశువులు, బర్రెలకు రైతులు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని ఆమె సూచించారు. ఈ శిబిరంలో సిబ్బంది భిక్షపతి, ప్రకాశ్, శోభన్ రైతులున్నారు.

## కమిటీలు తయారు చేయాలి

బెజ్జూర్, ఏప్రిల్ 22 : మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం అధికారులతో పాటు గ్రామస్తుల భాగస్వామ్యంతో కమిటీలు తయారు చేయాలి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీవో గౌరి శంకర్, పంచాయతీ ఏఈ మక్బుల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అభిలాష్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో ఒకరు.. గంజాయి కేసులో నలుగురు అరెస్ట్

**వివరాలు వెల్లడించిన మంచిర్యాల డీసీపీ భాస్కర్**

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 22 : సీసీసీ నస్పూర్ ఏరియాలో తాళం వేసిన ఇంట్లో దొంగతనం చేసిన కేసులో పట్టణంలోని గౌతమీనగర్‌కు చెందిన సున్నపు రాజుచంద్రకాంత్.., జన్నారం గంజాయి కేసులో పొనకల్‌కు చెందిన జునోజు రాజేశ్, సయ్యద్ సమీర్, ఎనగందుల వినయ్, రేండ్లగూడ మందపపల్లి గ్రామానికి చెందిన ఆకుల బాలాజీను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు మంచిర్యాల డీసీపీ భాస్కర్ తెలిపారు. డీసీపీ కార్యాలయంలో మంగళవారం ఏసీపీ ప్రకాశ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. 20న అర్ధరాత్రి సీసీసీ నస్పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాకతీయ హిల్స్‌లో నివాసముంటున్న భూపెల్లి లావణ్య ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. దర్యాప్తును ప్రారంభించగా, పాత నేరస్తుడైన మంచిర్యాలలో టీ పాయింట్ నడిపిస్తున్న గౌతమీనగర్‌కు చెందిన సున్నపు రాజుచంద్రకాంత్‌గా తేలిందన్నారు. గోదావరిఖనిలో దొంగలించిన సొత్తును విక్రయించేదుకు వెళ్తుండగా, పట్టుకున్నట్లు, అతడిని నుంచి దాదాపు 7 తులాల బంగారు అభరణములు, నేరానికి ఉపయోగించిన బైకును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అలాగే 22వ తేదీన జన్నారం ఎస్ఐ రాజవర్ధన్ ఇందన్‌పల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వచ్చిన కనిపించిన పొనకల్‌కు చెందిన జునోజు రాజేశ్, సయ్యద్ సమీర్, ఎనగందుల వినయ్, రేండ్లగూడ మందపపల్లి గ్రామానికి చెందిన ఆకుల బాలాజీని పట్టుకున్నట్లు తెలిపారు. వారి నుండి 1.20 కిలోల గంజాయి పటుటబడిందని, వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్, సీసీఎస్ మంచిర్యాల ఇన్‌స్పెక్టర్ కమలాకర్, ఎస్ఐ సీసీసీ నస్పూర్ జితేందర్ సింగ్, సీసీఎస్ ఎస్ఐ మధుసూదన్ రావు, లక్షెటిపేట సీఐ నరేందర్, జన్నారం ఎస్ఐ రాజవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

## చికిత్సపొందుతూ వృద్ధురాలి మృతి

తిర్యాణి, ఏప్రిల్ 22 : మండలంలోని గిన్నేధరి గ్రామానికి చెందిన సిడాం భాగ్యలక్ష్మి(58) సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. భాగ్యలక్ష్మి సోమవారం సాయంత్రం వివాహవేడుకకు హాజరై, రోడ్డు దాటుతుండగా, తిర్యాణి నుంచి గుడిపేట వైపు బైకుపై వస్తున్న కొర్వేత లక్ష్మిపతి డీ కొట్టాడు. తీవ్రంగా గాయపడగా, గిన్నేధరి దవఖానకు తరలించారు. అక్కడి నుంచి మంచిర్యాల ప్రభుత్వ దవఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతిచెందింది. కొడుకు సిడాం కాశీనాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఒకరికి జీవిత ఖైదు

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 22 : ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి, శారీరకంగా లోబర్చుకున్న మండలంలోని పర్సనంబాలకు చెందిన గేట్కర్ శ్రీకాంత్(23)కు పోక్సో కేసులో జీవిత ఖైదు శిక్షతో పాటు, రూ.60 వేల జరిమానా విధిస్తూ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్ మంగళవారం తీర్పునిచ్చారు. కేసులో నిందితుడికి శిక్షపడేలా కృషిచేసిన ప్రస్తుత ఏఎస్పీ చిత్తరంజన్, సీఐ బుద్దె రవీందర్, సిబ్బందిని ఎస్పీ శ్రీనివాస్ రావు అభినందించారు.

## ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి

రెబ్బెన, ఏప్రిల్ 22 : సింగరేణి సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని బెల్లంపల్లి ఏరియాజీఎం విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీపీలో మంగళవారం స్పెషల్ ఇన్సెంటివ్ సాధించిన కార్మికులను అభినందించారు. బొగ్గు నాణ్యత విషయంలో రాజీపడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పీవో మచ్చగిరి నరేందర్, పీఈ వీరన్న, మేనేజర్ శంకర్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, ఇంజనీర్ నరేశ్, ఎస్‌వో నారాయణ, క్వాలిటీ హెచ్‌వోడీ రవికుమార్, పర్సనల్ ఆఫీసర్ రజనీకుమార్, ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ కార్యదర్శులు కిరణ్‌బాబు, చంద్రశేఖర్ తదితరులున్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 22 : మంచిర్యాల స్నేహపౌండేషన్‌కు చెందిన 80 మంది కూచిపూడి నాట్య కళాకారిణులకు గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు దక్కింది. 2024లో గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన పోటీల్లో పాల్గొన్న కళాకారిణులు నృత్యాలను ప్రదర్శించారు. వారికి మంగళవారం గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్లు వచ్చినట్లు ఫౌండేషన్ చైర్మన్ కేవీ ప్రతాప్, శిక్షకురాలు డాక్టర్ కేవీ చిదానందకుమారి తెలిపారు. ఏడాదికిపైగా ఎదురు చూస్తున్న వారికి ఆనందం లభించిందని పేర్కొన్నారు.

## వక్ఫ్ అమిడ్‌మెంట్‌ను రద్దు చేయాలి

కాగజ్‌నగర్, ఏప్రిల్ 22 : వక్ఫ్ అమిడ్‌మెంట్ ఆక్ట్ 2025ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పట్టణంలో ముస్లింలు ర్యాలీ తీశారు. వక్ఫ్ అమిడ్‌మెంట్ ఆక్ట్ 2025కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అదనపు కలెక్టర్ ప్రభాకర్‌కు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక సమావేశం

వాంకిడి, ఏప్రిల్ 22 : రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపికపై వాంకిడి ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండల ప్రత్యేకాధికారి రాథోడ్ భిక్కు అధ్యక్షతన కమిటీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏపీఎం మహేశ్, వాంకిడి ఎస్‌బీఐ, టీజీబీ బ్యాంక్ మేనేజర్లు, వీవీ కార్పొరేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కూలీల పని సమయం తగ్గించాలి

కౌటాల, ఏప్రిల్ 22 : ఉపాధి హామీ కూలీలకు పని సమయం తగ్గించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బోడపల్లిలో ఉపాధి పని ప్రదేశానికి వెళ్లి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. 8 వారాలుగా చేసిన పనులకు కూలీ ఇంకా రాలేదని, ఇప్పించాలని డిమాండ్ చేశారు.

## ఆర్థిక సాయం

దండేపల్లి, ఏప్రిల్ 22 : దండేపల్లి మండలం ద్వారకా గ్రామానికి చెందిన అంబడిపెల్లి స్వరూప ఇంటి వద్ద గోడకూలి అనారోగ్యంతో బాధపడుతున్నది. నిరుపేద కుటుంబం కావడంతో ఆర్యవైశ్య సంఘం, కస్తూరి వెంకటేశ్, శివసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రూ.55,555తో పాటు, 25 కిలోల బియ్యం అందించారు. ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు యెలుగూరి వేణు, గడ్డం త్రిమూర్తి, కిషన్, శంకర్‌రావు, రమేశ్, శ్రీనివాస్, సత్యనారాయణ, అశోక్, పోచన్న న్నారు.

## ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

కన్నెపల్లి, ఏప్రిల్ 22 : కన్నెపల్లి కేజీబీవీలో ఇంటర్‌లో 24 నుంచి అడ్మిషన్లు ప్రారంభించనున్నట్లు స్పెషల్ ఆఫీసర్ పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్ బైపీసీలో 40 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.